జానపద కళారూపం

# శ్రీరామ లీలలు

డా॥ చిగిచర్ల కృష్ణారెడ్డి



తెలుగువారికి రూపురేఖల్ని దిద్దిన ఉద్గ్రంథాలు మూడు. అవి భారతం, భాగవతం, రామాయణం. భారతాన్ని కవిత్రయం వారు, భాగవతాన్ని పోతనాదులు, రామాయణాన్ని భాస్కరాదులు తెలుగులోనికి అనువదించారు. రామాయణాన్ని అనేకమంది కవులు రకరకాల పేర్లతో రచించారు. భాస్కర రామాయణం, మొల్ల రామాయణం, శ్రీమద్ రామాయణ కల్పవృక్షం మొదలైనవి. అలాంటి రామాయణానికి జానపద రామాయణం మూలం. జానపద రామాయణంలో రామునికి 'శాంత' అనే చెల్లెలుంది. ఇలాంటి మార్పులు అనేకం. భరతుడు తన తల్లితో నా మనసులోని దుఖఃము బాపుము అంటూ వేడుకున్నాడు. తన అన్న లేని చోట ఉండకూడదని భావించి భరతుడు ఎలా అరణ్యంలో తిరుగుతూ అన్నను ఎలా చేరుకున్నాడో తెలుసుకుందాం.

'అన్నలేని అయోధ్యలోన వుండలేనని వల్కెను... రణములోకి పోయి పాదములు' అన్న పాదాలు పట్టి నీవు వెంటనే అయోధ్య రావాలని వేడుకున్నాడు. వెంటనే శ్రీరాముడు ఈ విధంగా సమాధానమిచ్చెను.

'తల్లి కైక వరములందు ద్రోహ మేమియు లేదురా!... గురువు విశ్వామిత్రుల కుశలమా పురజనులకు'.

అన్న వినుమా అంటూ అన్నగారి ఆవేదన చూసి భరతుడు బాధను వ్యక్త పర్చినాడు.

తండ్రి మరణవార్త విని రాముడు బాధపడి భరతుడ్ని వెంటనే అయోధ్యకు వెళ్ళమని ఆజ్ఞాపించెను. అలా శ్రీరాముని పాదుకలు తీసుకుని భరతుడు అయోధ్యకు చేరి పాదుకా పట్టాభిషేకం జరిపి పాలన సాగిస్తున్నాడు. అడవిలోని శ్రీరామ లక్ష్మణ, సీతాదేవి ముగ్గురూ కలసి ఎలాంటి కష్టాలు అనుభవించినారో అని జానపదులు పద్ద కష్టాలుగానే భావించి చెక్కభజనలు పాడే సమయంలో రాగాలాపన ప్రత్యక్షంగా వింటే తెలుస్తుంది. శూర్పణక, శ్రీరాముడ్ని మోహించి రావటం, ఆమెతో 'మెలనాగ వినవే ఏకనారీ వ్రతుడనుగనవే - నాకంటే చిన్నవాడు, సుందరుడు లక్ష్మణుడు గలడు - .......... నిన్ను చూచిన పొందుగా పెండ్లాడగలడు. - నా మాట వినవే వీపున వ్రాలు వ్రాసెద జనవే! అంటూ లక్ష్మణుని దగ్గరకు పంపటం, శూర్పణక ముక్కు, చెవులు కోసి లక్ష్మణుడు పరాభవించటం. శూర్పణక తన అన్న రావణునితో తన పరాభవాన్ని వివరించింది. రావణుడు తన చెల్లెలి పరాభవాన్ని చూసి విని తట్టుకోలేక వెంటనే మారీచుడ్ని మాయలేడి వేషంలో పంపెను. మాయలేడి వేషంలో మారీచుడు రావటం, సీత ఆ జింకను చూసి కావాలని రాముడ్ని ఎలా చక్కని మాటలతో అడుగుతూ 'నా మాసోహర రామచంద్రా నా కోర్కెలు తీర్చుమా - పర్ణశాలకు వచ్చెను బంగారు లేడిని చూడుమా సుందరంగా దాని కన్నులు సుక్కలు కాచోలును - ప్రాణనాథా దాని దేహము పంచె వన్నె సాయరా!

చెవులు శృంగారంబులు దాని కొమ్ములే విల్లనంబులు- చిక్కకున్నను దాని దేహము పట్టి తెమ్ము మనోహరా' మాయలేడి వెంట రాముడు వెళ్ళటం 'హా సీతా, హా లక్ష్మణా' అనే మాట సీత వినటం లక్ష్మణున్ని నిందించటం, లక్ష్మణుడు వెళ్ళటం రావణుడు సీతను అపహరించటం, ఆంజనేయుడు, సుగ్రీవులు వానరసైన్యం సీతను వెదకడానికి వెళ్ళటం, అతర్వాత శ్రీరాముడు అంగదుడ్ని రాయబారం పంపాడు. రాయబారం అనంతరం విభీషణుడును లంకకు రాజును చేసే తరుణంలో విభీషణుడు శ్రీరాముడ్ని ఒక కోర్కెను కోరెను. అది ఏమనగా విభీషణుడు నేను ఈ రోజు రాజైనాను నాలోని రాక్షసత్వం బయటపడుతోంది. మీరు అనుమతిస్తే ఒకరోజు గ్రామాల మీద పడి మనుషుల్ని తింటాను అంటాడు. రాముడు సరే అంటాడు. ఆ సమయంలో ఆంజనేయుడు కలుగచేసుకుని రామచంద్ర ప్రభూ! చిన్న సవరణ చేయాలి. అలాగైతే విభీషణుడు అందర్నీ తింటాడు. నేను ఏ గ్రామంలో లేకుండా ఉంటానో ఆ గ్రామంలో మనుషుల్ని తినమని వివరిస్తాడు. విభీషణుడు ఒప్పుకుంటాడు. వెంటనే ఆంజనేయుడు అన్ని గ్రామాల ప్రజలకు నాకు ఆలయాలు కట్టండి నా రూపం ప్రతిష్ఠించండి అని చెప్పాడట. అలా ఆంజనేయస్వామి లేని గ్రామం లేదు. అలా విభీషణుడు వెనక్కి వెళ్లాడు.

ఇలాంటి జానపదులు కథలు కోకొల్లలు. అనేక రకాల ఉపకథలు, జానపదులు నిత్య జీవితంలో అల్లుకున్న కథలు, చెక్కభజనలు రకరకాలు అడుగులు వేస్తూ ఆడి పాడుకుంటారు.

'రారే రామరామా శ్రీ రాముల పెండ్లికి అని పాడుకుంటారు'.

(వచ్చే సంచికలో
గణపతి గురించి...)

నెం. 1 క్వాలిటీ ఫోటోలకు...
**ఎవరెస్ట్ స్టూడియో**
బుట్టాయిపేట, మచిలీపట్నం
ఫోన్ : 21095
కుమార్ విజయ్